# <u>పత్రికా ప్రకటన</u>

తేది.31.05.2018.

## <u>మారుతాళాలతో కార్లను దొంగిలించిన నేరస్థుడు అరెస్ట్</u>

### *6 కేసుల్లో సుమారు రూ.39.45 లక్షల విలువైన 7 కార్లు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.31.05.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంపై నిఘా ఏర్పాటు చేసి టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి భీమనవారిపేట మిల్క్ ప్రాజెక్ట్ వెనుక అనుమానాస్పదంగా ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో పట్టుబడ్డ వ్యక్తి రాత్రి సమయాల్లో పార్కింగ్ చేసిన కార్లను గుర్తించి, మారు తాళాలతో వాటిని దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఇతన్ని అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి 6 కేసుల్లో సుమారు రూ.39.45 లక్షల విలువైన 7 కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఇబ్రహీంపట్నంకు చెందిన ముడావత్ మున్నా (33) గత కొంత కాలంగా కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. చెడు వ్యసనాలకు అలవాటు పడిన మున్నా సులబంగా డబ్బు సంపాదించి విలాసవంతంగా జీవించాలనుకుని కార్లను దొంగతనం చేయడం ప్రారంభించాడు. రాత్రి సమయాల్లో ఇళ్ళ ముందు మరియు వివిధ పార్కింగ్ ప్రవేశాల్లో నిలిపి ఉన్న కార్లను గుర్తించి తన వెంట తెచ్చుకున్న మారు తాళాలను ఉపయోగించి చాకచక్యంగా కార్లను దొంగిలిస్తాడు. ఈ క్రమంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి పండిట్ నెహ్రూబస్‌స్టాండ్ సమీపంలో రెండు కార్లు, అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు కార్లు, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక కారు, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక కారు మరియు పమిడి ముక్కల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక కారు మొత్తం 7 కార్లను దొంగిలించడం జరిగింది.

విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.31.05.2018న టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి భీమనవారిపేట మిల్క్ ప్రాజెక్ట్ వెనుక నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.39.45 లక్షల విలువైన 7 కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>ప్రజలకు గమనిక :</u>

ప్రజలు ప్రస్తుతం ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకుంటే సంఘంలో జరిగే పలు రకాల నేరాలను ప్రజా సహకారంతో అరికట్టవచ్చు. ఈ మధ్య కాలంలో వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులును గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఏదైనా సంఘటన/నేరం జరిగినప్పుడు సాంకేతికంగా ఆధారాలను గుర్తించడం లేదా సేకరణ మరియు విశ్లేషణ ద్వారా తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. కావున ప్రతి వాణిజ్య సముదాయాలు, కాలనీలు, అపార్ట్‌మెంట్‌ల వద్ద లోపల మరియు వెలుపల హై రెసెల్యూషన్ సామర్థ్యం కలిగిన సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ముఖ్యంగా రాత్రి సమయాల్లో అవి పని చేసే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ముఖ్యంగా ఆ ప్రాంతంలో సీసీ కెమేరాల నిఘా ఉందని తెలిస్తే నేరస్తులు కూడా నేరం చేసేందుకు సాహసించరు. నేరస్తులను పట్టుకునేందుకు, నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమేరాలు కీలకపాత్ర పోషిస్తాయి.

--xx--